మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

గురువారం THURSDAY 4.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 190 ‖ వెల (Price) రూ.6.50

అష్టమి

గురువారం, సూర్యోదయం: 6-47, సూర్యాస్తమయం: 5-54. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి రాత్రి 10-05 వరకు. నక్షత్రం: హస్త సాయంత్రం 5-33 వరకు. వర్జ్యం: రాత్రి 2-19 నుంచి తెల్లవారుజామున 4-04 వరకు. రాహుకాలం: పగలు 1-43 నుంచి పగలు 3-07 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-29 నుంచి ఉదయం 11-14 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-55 నుంచి పగలు 3-40 వరకు. అమృతకాలం: ఉదయం 10-51 నుంచి పగలు 12-38 వరకు.

భగ్గుమన్న ఇథనాల్

..రైతులపై లాఠీచార్జ్

నిర్మల్ జిల్లాలో ఇథనాల్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ 10 వేల మంది ఆందోళన

ఫ్యాక్టరీ గోడలు, షెడ్ల ధ్వంసం.. కారుకు నిప్పు

రంగంలోకి పోలీసులు.. అన్నదాతలపై లాఠీ

ఫ్యాక్టరీని తరలించకుంటే ఆందోళనలు ఉధృతం

కర్షకుల హెచ్చరిక.. నేడు బంద్‌కు పిలుపు

దిలావర్‌పూర్, జనవరి 3: రైతులపై లాఠీ దెబ్బ పడింది. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్-గుండంపల్లి శివారులో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. పంట పొలాలను కలుషితం చేసే ఈ పరిశ్రమను తరలించాలంటూ బుధవారం గుండంపెల్లి, దిలావర్‌పూర్, న్యూలోలం, సముందర్ పెల్లి గ్రామాలకు చెందిన దాదాపు 10 వేల మంది రైతులు, ప్రజలు ఫ్యాక్టరీ వద్ద ఆందోళన చేపట్టారు. పరిశ్రమల 2వ పేజీలో

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్-గుండపల్లి శివారులో ఇథనాల్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ రోడ్డుపై బైఠాయించిన రైతులు

సిరాజ్ సఫారీ

ఆరు వికెట్లతో హైదరాబాదీ సంచలన ప్రదర్శన

తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 55కే ఆలౌట్

టెస్టుల్లో భారత్‌పై ఇదే అత్యల్ప స్కోర్

తొలి ఇన్నింగ్స్‌లో 153కు ఇండియా ఆలౌట్

11 బంతుల తేడాతో ఆరు వికెట్లు ఫట్

తొలి రోజు కుప్పకూలిన 23 వికెట్లు

సుదీర్ఘ టెస్టు క్రికెట్ చరిత్రలో కొత్త అధ్యాయం. పేస్‌కు స్వర్గధామమైన కేప్‌టౌన్‌లో భారత్, దక్షిణాఫ్రికా రెండో టెస్టు చరిత్రలో నిలిచిపోయిన క్షణం. హైదరాబాదీ స్పీడ్‌స్టర్ మహమ్మద్ సిరాజ్(9-3-15-6) వీరవిహారంతో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 55 పరుగులకే కుప్పకూలింది. సిరాజ్ సూపర్ స్వింగ్‌తో సఫారీలు చిగురుటాకులా వణికిపోయారు.

ఇన్‌స్వింగ్, ఔట్‌స్వింగ్, గుడ్‌లెంగ్త్ ఇలా బంతి ఏదైనా వికెటే లక్ష్యంగా సిరాజ్ చెలరేగడంతో టెస్టుల్లో భారత్‌పై దక్షిణాఫ్రికా అత్యల్ప స్కోరుకు పరిమితమైంది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన టీమ్ ఇండియా 153 పరుగులకు ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌కు దిగిన దక్షిణాఫ్రికా మూడు వికెట్లు కోల్పోయి 62 పరుగులు చేసింది. మొత్తంగా తొలి రోజు ఆటలో 23 వికెట్లు పడిపోవడం విశేషం. 14

బుధవారం సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న పోర్ట్స్ సెజ్ సీఈవో, గౌతమ్ అదానీ పెద్ద కుమారుడు కరణ్ అదానీ, చిత్రంలో అదానీ ఏరోస్పేస్ సీఈవో ఆశిశ్‌రాజ్ వన్షీ

సీఎంతో 'అదానీ' భేటీ

రాష్ట్రంలో పెట్టుబడులకు సహకరిస్తాం

అమర్‌రాజా, అదానీ గ్రూప్‌లకు రేవంత్ భరోసా

మరిన్ని పెట్టుబడులు ప్రకటించిన అమరరాజా

ఏరోస్పేస్ పార్కు, డాటా సెంటర్ ప్రాజెక్టులపై అదానీ గ్రూప్ చర్చలు.. పెట్టుబడులకు సిద్ధం 3

సిట్, సీబీఐ దర్యాప్తు అక్కర్లేదు

అదానీపై సెబీ దర్యాప్తు చాలు.. కోర్టు జోక్యం పరిమితం

అదానీ షేర్ల మ్యానిప్యులేషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు 7

అదానీ గ్రూప్ అక్రమాలపై సెబీ శీతకన్ను

మీడియా బయటపెట్టినా దర్యాప్తులో సెబీ పక్షపాతం

సుప్రీం తీర్పుపై కాంగ్రెస్ స్పందన

క్రోనీ క్యాపిటలిజంపై మా పోరు ఆగదు: జైరాం రమేశ్ 7

తెలంగాణకు బీఆరెస్సే బలం..దళం..గళం

ఢిల్లీలో తెలంగాణ వాణిని వినిపించేది గులాబీ పార్టీయే

బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు.. వారికి స్వప్రయోజనాలే ముఖ్యం

కాంగ్రెస్ హామీల అమలుకు ఇంకా 70 రోజులే: కేటీఆర్

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, వినోద్‌కుమార్ తదితరులు

- తెలంగాణ ప్రయోజనాలకు బీఆర్ఎస్ శ్రీరామరక్ష
- మతపిచ్చి తప్ప తెలంగాణకు బీజేపీ ఏమిచ్చింది?
- ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- ఆ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన మొత్తం హామీలు 420
- గడువులోగా హామీలన్నీ అమలు చేసి తీరాల్సిందే
- అసెంబ్లీ ఎన్నికల్లోని పొరపాట్లను సరిదిద్దుకుంటాం
- లోక్‌సభవారీగా సమావేశాలు.. అసెంబ్లీ భేటీలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు
- ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పార్టీ సమావేశం

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): తెలంగాణ బలం, దళం, గళం బీఆర్ఎస్ పార్టీయేనని, ఢిల్లీలో తెలంగాణ మాట వినిపించింది, వినిపించేది భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీలేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు అన్నారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడేది, తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామ రక్ష లాంటిది బీఆర్ఎస్ పార్టీ అని నొక్కిచెప్పారు. తెలంగాణ హక్కులు, నిధులు, నీళ్లు, ఇతర సమస్యలపైన బలంగా పోరాడగలిగేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. అందుకే రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను 2వ పేజీలో

మే 10 నుంచి టీఎస్ ఎంసెట్

రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయం

ఒకట్రెండు రోజుల్లో తేదీలు

ఈ వారంలో ప్రవేశ పరీక్షల షెడ్యూళ్లు కూడా విడుదల 8

సంక్రాంతి సెలవులు ఆరు రోజులు

12 నుంచి 17 వరకు పాఠశాలలకు సెలవులు

18న బడులు ఓపెన్

13-16వరకు కాలేజీలకు 8

బాత్రూంకు వెళ్తే బయోమెట్రిక్

టాయిలెట్‌కు వెళ్లొచ్చిన ప్రతిసారీ అభ్యర్థుల తనిఖీ తప్పనిసరి

అధికారులు, అబ్జర్వర్లు, సహాయకులకూ నిబంధన

జేఈఈ నిర్వహణపై ఎన్టీఏ కీలక నిర్ణయం 7

రాహుల్ బొజ్జా | రఘునందన్‌రావు | వీవీ శ్రీనివాస్‌రావు | రెమా రాజేశ్వరి

భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు

18 మంది ఐఏఎస్‌లు, 23 మంది ఐపీఎస్‌లు

సీఎంవో సంయుక్త కార్యదర్శిగా సర్వే సంగీత

21 మంది నాన్‌క్యాడర్ ఎస్పీల బదిలీ

మరో ఎనిమిది మంది అధికారులకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగింత

ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు రెమా రాజేశ్వరి

ప్రజావాణి నోడల్ ఆఫీసర్‌గా డీ దివ్య

టెక్నికల్ సర్వీసెస్ డీజీపీగా శ్రీనివాసరావు

ఫైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా స్మిత

బీసీ సంక్షేమ ముఖ్య కార్యదర్శిగా బుర్రా

రాహుల్ బొజ్జా, హరిచందనకు మళ్లీ బదిలీ

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో భారీ సంఖ్యలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. 18 మంది ఐఏఎస్‌లు, 23 మంది ఐపీఎస్‌లు, 21 మంది నాన్ క్యాడర్ ఎస్పీలను బదిలీ చేస్తూ బుధవారం సర్కారు ఉత్తర్వులు జారీచేసింది. వీరితోపాటు మరో 8 మంది ఐఏఎస్ అధికారులకు ఇతర శాఖల పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ కుమార్తె సర్వే సంగీతను సీఎం కార్యాలయంలో సీఎం సంయుక్త కార్యదర్శిగా నియమించింది. గతంలో సీఎం 10వ పేజీలో

ఇరాన్‌లో మారణకాండ

103 మంది మృతి

188 మందికి గాయాలు

జనరల్ సులేమాని స్మారక కార్యక్రమంలో నిమిషాల వ్యవధిలో జంట పేలుళ్లు 7

ఇది ఉగ్రదాడే.. కెర్మాన్ డిప్యూటీ గవర్నర్

ప్రపంచంలోనే అతిపెద్ద క్రూయిజ్ షిప్

టైటానిక్ కన్నా ఐదు రెట్లు పెద్దది

ఈ నెల 27న ప్రారంభం 12



జీఎస్‌డీపీలో తెలంగాణ టాప్

రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3,08,732

11.97శాతం వృద్ధిరేటుతో మొదటిస్థానంలో

తొమ్మిదేండ్లలో సాధించిన వృద్ధి ఫలితమే ఇది

స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో దక్షిణాదే అగ్రగామి 2

దేశంలో క్యాన్సర్ భూతం!

ఆసియాలోనే రెండో స్థానంలో భారత్

2019లో 12 లక్షల కొత్త కేసుల నమోదు

మహమ్మారితో 9.3 లక్షల మంది మృతి

లాన్సెట్ అధ్యయనంలో వెల్లడి 12